476) బౌళి

ప॥ ఎఱుగుటకంటే నెఱగమే మేలు। మఱి తెలివికంటే మఱపే శుభము॥

చ॥ లంపటా లెఱుగము లవలవ లెఱగము। పంపులబాల్యమే పరిణామము।
యింపులు నెఱుగము యెగ్గులు నెఱగము। జంపులనిదురే సకలసౌఖ్యము॥

చ॥ ఆస లివెఱుగము అలమట లెఱుగము। మూసినగర్భమే మున సుఖము।
వాసులునెఱగము వంతులు నెఱగము।వేసట పుట్టనివిధమే సుఖము॥

చ॥ పాపము లెఱగము బంధము లెఱగము। శ్రీపతిదాస్యమే శేఖరము।
యేపున శ్రీవేంకటేశ్వరుశరణమే। తీపులుమఱపేటిదివ్యానందము॥